## నాలుగు లైన్ల రహదారికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం



3

కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
శుక్రవారం 07 మార్చి 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# రెండున్నర దశాబ్దాల పోరాట ఫలితం..

### సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

- సత్తుపల్లి, మధిర నియోజకవర్గ పరిధిలో సాగర్ ఆయకట్టు కు ప్రయోజనం
- డిజైన్ లో లేకుండా సత్వర వినియోగం కోసం లింక్ కెనాల్ పూర్తి చేసి గోదావరి జలాలు తరలింపు కు కృషి చేసిన మంత్రి తుమ్మల, వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కృషి అభినందనీయం
- ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కు పాలేరు అనుసంధానం సత్వరమే పూర్తి చేయాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా రైతాంగం రెండున్నర దశాబ్దాల పోరాట ఫలితమే గోదావరి జలాలు సాగర్ ఆయకట్టుకు తరలింపు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం సీతారామ లింక్ కెనాల్ లో గోదావరి జలాలు ప్రవాహంను మిగతా 2లో..

## కామన్ సర్వీస్ సెంటర్లతో ప్రజలకు విస్తృతంగా సేవలు

- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ
- కామన్ సర్వీస్ సెంటర్ వర్క్ షాప్ లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారిణి

4




## బూర్గంపాడు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ



5



## డా.కూరపాటి మెడలో మరో హారం..

- తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ లీగల్ కమిటీ సభ్యుడిగా ఎంపిక

4

## జె.యన్.టి.యు ఫలితాలలో ఎస్‌బీఐటీ ప్రభంజనం...

- 9.85 యస్.జి.పి.ఏ తో రాష్ట్ర స్థాయిలో సంచలనం సృష్టించిన యస్.బి.ఐ.టి.

2



## క్రీడా కోచ్‌లకు ఘన సత్కారం..





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

క్రీడారంగంలో క్రీడాకారులకు ప్రత్యేక తర్ఫీదును ఇస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న ప్రముఖ క్రికెట్ సీనియర్ కోచ్ మహమ్మద్ మతిన్, టేబుల్ టెన్నిస్ సీనియర్ కోచ్ సాంబమూర్తిల సేవలు ప్రశంసనీయమని నేచురోపతి వెల్నెస్ సెంటర్ అధినేత శ్యానంపూడి శ్రీహరి అన్నారు. గురువారం ఖమ్మంలోని సెంటర్లో వారి వెల్నె సెంటర్లో క్రీడా కోచ్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో రమేష్, త్రివేణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి, ఎస్టి ఉద్యోగులను వేధిస్తున్న తాసిల్దార్

- **విధుల నుండి తొలగించాలి**
- **జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేత**
- **అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ల సత్యం**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అంబేద్కర్ యువజన సంఘం, తుడుందెబ్బ ఆధ్వర్యంలో సింగరేణి మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను తాసిల్దార్ వేధింపులకు గురిచేస్తున్న విషయాన్ని ఎస్సీ, ఎస్టీ సంఘాలు ఖమ్మం డిఆర్ఓ ని, ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్య నారాయణ ని కలిసి వినతి పత్రం అందించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను వేధిస్తున్న తహసీల్దార్ పై వెంటనే చర్యలు తీసుకోని శాశ్వతంగా వారిని విధుల నుండి తొలగించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ల సత్యం, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆదర్శ రాములు, తుడు దెబ్బ జిల్లా నాయకులు తాటి పాపారావు, అంబేద్కర్ యూత్ జిల్లా అధ్యక్షులు డి.అశోక్, పాయం వెంకటేశ్వర్లు, ఎమ్.నగేష్ జి.కార్తీక్ తదితరులున్నారు.

# రెండున్నర దశాబ్దాల పోరాట ఫలితం..

(మొదటిపేజీ తరువాయి..)

తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఇరవై ఐదు సంవత్సరాల క్రితం కృష్ణ బెసిన్ లో ఏర్పడిన నీటి సంక్షోభం, మరోవైపు కర్ణాటక ఆల్మట్టి ప్రాజెక్టు నిర్మాణం తో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయం కు గోదావరి జలాలు తరలింపు మాత్రమే సాగు నీరు అందించేందుకు అవకాశం ఉందని పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగాయి అన్నారు, ముఖ్యం గా మాజీ పార్లమెంటు సభ్యులు తమ్మినేని వీరభద్రం గోదావరి జలాలు సాధన మహా ప్రస్థానం పాదయాత్ర దుమ్ముగూడెం ప్రాజెక్ట్ అవశ్యకత, అవసరం యావత్తు జిల్లా ప్రజలు గుర్తించారు అని అన్నారు. 2005 డిసెంబర్ 31 న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి దుమ్ముగూడెం ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసి 20 సంవత్సరాల పూర్తి అయ్యింది, 2016 లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు మరోసారి సీతారామ ప్రాజెక్ట్ కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు గత ప్రభుత్వ కాలం లో పూర్తి అయిన ప్రాజెక్టు పనులు అధారంగా గోదావరి జలాలు వినియోగంలోకి తీసుకువచ్చే ప్రయత్నం లో భాగంగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కృషి మేరకు ఏన్కూరు వద్ద సాగర్ కెనాల్‌కు గోదావరి సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ లింక్ చేసే సీతారామ లింక్ కెనాల్ మంజూరు చేసి పనులు పూర్తి స్థాయిలో కాకపోయినా ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న సాగునీటి సమస్యలు పరిష్కారం కోసం గోదావరి జలాలు బుధవారం రాత్రి సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలకు తరలించడం అభినందనీయం అన్నారు, సీతారామ లింక్ కెనాల్ తో సత్తుపల్లి, మధిర నియోజకవర్గ పరిధిలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న సాగు భూములు కు ఉపయోగం అన్నారు, కృష్ణ జలాలపై ఉభయ తెలుగు రాష్ట్రాలు మధ్య వివాదం నడుస్తున్న నేపథ్యంలో గోదావరి జలాలు పాలేరు రిజర్వాయర్ కు తరలింపు చేయాల్సి అవసరం ఎక్కువగా ఉంటుంది అన్నారు.ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కు పాలేరు అనుసంధానం మాత్రమే మార్గం అని పాలేరు రిజర్వాయర్ అనుసంధానం చేసే సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ సత్వరమే పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్స్ వైరా నియోజకవర్గ పరిధిలో కారేపల్లి, ఇల్లందు నియోజకవర్గ పరిధిలో కామేపల్లి తోపాటు ఇతర మండలాల్లో సాగు భూములకు సాగు నీరు అందించాలి అని కోరారు, ఏన్కూరు మండలంలో సాగు భూములకు సీతారామ లింక్ కెనాల్ ప్రారంభం నుంచి సైడ్ పంట కాలువలు నిర్మాణం చేయాలి అని డిమాండ్ చేశారు లింక్ కెనాల్ నిర్మాణం చేసి సాగు నీరు విడుదల చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కృషి కి అభినందనలు తెలియజేస్తున్నాం అదే సమయ ంలో పాలేరు రిజర్వాయర్ అనుసంధానం అలస్యం అయితే మంత్రి తుమ్మల తోపాటు జిల్లా మంత్రులు భాధ్యత వహించాల్సి ఉంటుంది అని అన్నారు . సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పాలేరు రిజర్వాయర్ అనుసంధానం చేసే వరకు ఆందోళన పోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు దొంతి బోయిన నాగేశ్వర రావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా లక్ష్మా, రైతు సంఘం మండల నాయకులు నండూరి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు వెల్పుల రాములు, మండల పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎస్ కె జానీ, వెంకటేశ్వరరావు, రాజు, బాబులాల్, మాదపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జె.యన్.టి.యు ఫలితాలలో ఎస్‌బీఐటీ ప్రభంజనం...



- **9.85 యస్.జి.పి.ఏ తో రాష్ట్ర స్థాయిలో సంచలనం సృష్టించిన యస్.బి.ఐ.టి.**

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

జె.యన్.టి.యు. తృతీయ సంవత్సర ఇంజనీరింగ్ ఫలితాలలో తమ కళాశాల బి.టెక్. డాటాసైన్స్ విద్యార్థిని నూనె ప్రియంవధ సహస్రీ 9.85 యస్.జి.పి.ఏతో రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించారని, మొత్తంగా 12 మంది విద్యార్థులు 9.00 యస్.జి.పి.ఏ. పైగా సాధించటం ఎంతో గర్వకారణమని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణతో జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో తమ కళాశాలను అగ్రస్థానంలో నిలిపిందని ఆయన తెలిపారు. అనుభవం కలిగిన అధ్యాపకులు, నాణ్యమైన విద్యాబోధనతో కేవలం సి.యస్.ఈ. లోనే కాక అన్ని విభాగాలలోను సత్తాచాటామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎం జి. ధాత్రి తెలిపారు. అటానమస్ హెూదా కు తగ్గ రీతిగా ల్యాబ్స్, లైబ్రరీ మరియు ఇతర అత్యాధునిక సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించగలిగామని వారు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ సి.యస్.డి. విభాగములో నూనె ప్రియంవధ సహస్రీ 9.85, ఈ.సి.ఈ లో బుర్రి ఉష్ణశ్రీ, సి. హెచ్. రాధిక, యస్.కె. హాఫీజ్ 9.50, సి.యస్.ఈ. లో యమ్. సాయి దీప్తి 9.4, ఈ.సి.ఈ. లో జి. మనుశ్రీ, యస్. కార్తీక్ 9.35, సి.యస్.ఈ లో యమ్.డి. ఆయేషా 9.25, ఈ.సి.ఈ. లో బి. రచిత 9.20. సి.యస్.ఈ. సాయి అమూల్య 9.10, ఈ.ఈ.ఈ. లో జి. శ్రీలక్ష్మి, యమ్.డి. సానియా 9.0 యస్.జి.పి.ఏ సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాస రావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా.జె. రవీంద్రబాబు, డాఎం యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు డాఎం అమిత్యంధాజ్, నాగమణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లైన్ల రహదారికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం







ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ముదిగొండ నుంచి వల్లభి వరకు నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి గురువారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముదిగొండ పట్టణ పరిధిలో ముదిగొండ నుంచి వల్లభి వరకు 5 కిలో మీటర్ల మేరకు ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారిని 28 కోట్ల రూపాయల ప్లాన్ నిధుల అంచనా వ్యయంతో నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ నిధులతో రహదారి విస్తరణతో పాటు డ్రైనేజి, ఫుట్ పాత్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రోడ్లు, భవనాలు శాఖ ఎస్ఇ హేమలత, ఇఇ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కమల వికాసం

- **బీజేపీ నేత తాండ్ర హర్షం**
- **ఎమ్మెల్సీలు గా మల్క కొమరయ్య, అంజిరెడ్డికి అభినందనలు**



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా ఘన విజయం సాధించిన బీజేపీ అభ్యర్థులు ముల్క కొమరయ్య మరియు అంజి రెడ్డిలకు బీజేపీ రాష్ట్ర నాయకులు తాంద్ర వినోద్ రావు శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఓట్లు వేసి గెలిపించిన ఉపాధ్యాయులకు విద్యావంతులకు ధన్యవాదాలు తెలియ చేశారు. వారి విజయం మామూలు విజయం కాదని మొత్తం తెలంగాణ బీజేపీ కార్యకర్తలు తమ విజయంగా భావిస్తున్నామని అన్నారు. తెలంగాణలో ఎప్పుడు, ఎక్కడ ఎన్నికలు జరిగిన గెలిచేది బీజేపీ అభ్యర్థులేనని అన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారని ఇప్పుడు ప్రజల చూపు బీజేపీ వైపు వున్నదని, రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలుపు కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటిదని అన్నారు. తెలంగాణలో కూడా ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరుకుంటున్నారని దీనికి నిదర్శనమే ఈ ఇద్దరి అభ్యర్థుల గెలుపని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. తెలంగాణలో బీజేపీ ఎక్కడ ఉంది అని ఎద్దేవా చేసిన వారు ఒక సారి మా బలంచూడండి లోక్ సభ లో 8మంది, రాజ్యసభలో ఇద్దరు ఎంపీ లు, విధాన సభలో 8మంది ఎమ్మెల్యే లు, శాసన్ మండలిలో ఇద్దరు ఎమ్మెల్సీలు మొత్తంగా 20 మంది అని వారికి చురకలు వేశారు. దేశ వ్యాప్తంగా మోడీ గారి పాలనకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని, వారి పాలనలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ కూడా తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ప్రజలంతా బీజేపీ ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

# ఏన్కూర్‌లో మహా ధర్నాకు ప్రజలు కదిలి రావాలి

- **సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**




ఏన్కూర్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కొరకు సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల పది నుంచి గ్రామాల్లో సమస్యలపై సిపిఎం బృందం పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలతో పాటు ఎన్నికలు ఇచ్చిన హామీలను అమలు కొరకు సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 20న ఏన్కూరు మండల కేంద్రంలో భారీ ప్రదర్శన తాసిల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నాకు సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరూ పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. సిపిఎం మండల కమిటీ సమావేశం గురువారం మండల కమిటీ సభ్యులు షేక్ జానీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణకు తగిన స్థాయిలో నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం కోసం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీల తో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీ కూడా సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు. ఇప్పటికి రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదని రైతు భరోసా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి దాపరించిందని అన్నారు. వితంతు , వృద్ధులకు, పెన్షన్లు మంజూరి కాలేదని, ఉన్న పెన్షన్ దార్లకు 4000, 6000 పెంచుతామని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదని గుర్తు చేశారు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ప్రజాపాలన గ్రామసభలో పేర్లను ప్రకటించి పైలెట్ ప్రాజెక్టు గ్రామాల కే పథకాలు అములు పరిమితం చేయటం, మిగతా వారిని విస్మరించడం తగదని విమర్శించారు. అర్హులైన వారందరికీ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.సమస్యలతో బాధపడే ప్రజలందరూ సిపిఎం ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో కలిసి రావాలని కోరారు. ఏజెన్సీ మండలం సమగ్ర అభివృద్ధికి తగిన స్థాయిలో నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. భూమిలేని పేదలందరికీ ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా 12000 రూపాయల ఇందిరామ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి దొంతబయిన నాగేశ్వరావు మాట్లాడుతూ మండల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రణాళిక బద్ధంగా పరిష్కారం కోసం పోరాటాల రూపకల్పన చేశామని ప్రజలందరూ మద్దతుగా నిలబడి సమస్యల పరిష్కారాన్ని జరిగే పోరాటాలు కలిసి రావాలని కోరారు. సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య సంస్మరణ సభ ఈ నెల 9న సుజాతనగర్ లో జరుగుతుందని పార్టీ శ్రేణులు అందరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల సీనియర్ నాయకులు గుండా సత్యనారాయణ రెడ్డి ఏర్పుల రాములు, కాలసాని సాయికుమార్, భూక్యా లచ్చు నాయక్, నండూరి శ్రీనివాసరావు, అడపా శ్రీనివాసరావు,అంబల జయ,వరపాల రవి తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాల వారి వివాహ వేడుకలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు





కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్

అశ్వారావుపేట(నియోజకవర్గం),ములకలపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న పుష్పాల శ్రీదేవి - వెంకన్న దంపతుల కుమార్తె భార్గవి వివాహ వేడుకలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల పార్టీ అధ్యక్షులు మొరాంపూడి అప్పారావు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, నాయకులు మల్లెల రవి చంద్ర, ముత్యాల వెంకటప్పారావు, జీ.వి. , దారా కరుణాకర్, సమ్మయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, పుష్పాల చందర్ రావు, బండి కొమరయ్య, సున్నం బాబు రావు, పుష్పాల హనుమంత్ రావు, గోలి సందీప్, పుష్పాల సాయి,తదితరులు పాల్గొన్నారు.

# కామన్ సర్వీస్ సెంటర్లతో ప్రజలకు విస్తృతంగా సేవలు

- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ
- కామన్ సర్వీస్ సెంటర్ వర్క్ షాప్ లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారిణి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కామన్ సర్వీస్ సెంటర్లతో ప్రజలకు విస్తృతంగా సేవలు అందుతాయని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ వర్క్షాప్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించా రు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ అభివృద్ధి గ్రామ స్థాయిలో తీసుకుని వెళ్లేందుకు, గ్రామాలలో డిజిటల్ సేవలు మెరుగుపరచడానికి, ఆర్థిక ప్రగతి ఈ గవర్నెన్స్ అందించేందుకు కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుంద ని అన్నారు.దేశంలోని 10 జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఈ కార్యక్రమం అమలు చేస్తుండగా, మన ఖమ్మం జిల్లా ఇందులో ఎంపిక కావడం జరిగిందని తెలిపారు.ఖమ్మంలోని 589 గ్రామ పంచాయతీ లలో ఇప్పటికే 434 కామన్ సర్వీస్ సెంటర్ లు ఏర్పాటు చేసి డిజిటల్ సేవలు అందిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో మిగిలిన 155 గ్రామాలలో సైతం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళా సంఘాలచే కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామని, 68 మంది స్వశక్తి మహిళా సంఘాలను గుర్తించా మని, మిగిలిన సెంటర్లకు ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొంది ంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 155 గ్రామాలలో కామన్ సర్వీస్ సెంటర్లను మహిళలకు కేటాయిం చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మహిళా శక్తి క్రింద స్త్రీ టీ బ్రాండ్ ఏర్పాటు చేసి మంచి విజయం సాధించామని తెలిపారు. ఎస్.పి.వి & హెడ్ జి2సి డా. విఘ్నేష్ స్వర్ణ మోహన్ మాట్లాడుతూ, ప్రజలకు సహాయార్థంగా ఉండేందుకు కామన్ సర్వీస్ సెంటర్ పని చేస్తుందని, కామన్ సర్వీస్ సెంటర్లలో రెండు కంప్యూటర్లు ఉండాలని, దివ్యాంగులు సైతం వినియోగించుకునేలా ర్యాంప్ ఏర్పాటు చేయా లని, ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలు తెలిసేలా బోర్డు పెట్టాలని అన్నారు. ప్రభుత్వ, బ్యాంకింగ్, ఆదార్ సేవలు, ఇతర పౌర సేవలను కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. మీ సేవ కేంద్రాల ద్వారా అందే సేవలు కామన్ సర్వీస్ సెంటర్ నుంచి కూడా అందేలా ప్రయత్నాలు చేస్తున్నా మని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా రుణాలు మంజూరు చేస్తే బ్యాంకులో నుంచి కమీషన్ లభిస్తుందని, కామన్ సర్వీస్ సెంటర్ నుంచి బీమా, కరెంట్ బిల్లులు, ఇతర బిల్లుల చెల్లింపులు, పాన్ కార్డు, పాస్ పోర్ట్ దరఖాస్తు, క్రెడిట్ కార్డు, బస్సు, రైల్, విమాన టికెట్ల బుకింగ్ వంటి వివిధ రకాల సేవలు అందించడ ంలో మంచి కమీషన్ లభిస్తుందని అన్నారు. ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలపై ఫిర్యాదుల నమోదుకు కూడా కామన్ సర్వీస్ సెంటర్ వినియోగించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఎస్బిఐ ఆర్ఎం లింగస్వామి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, సి.ఎస్.సి. రాష్ట్ర హెడ్ కె. సునీల్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నేతలు



సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

సత్తుపల్లి పట్టణంలోని మాధురి ఫంక్షన్ హాల్ నందు జరిగిన పట్టణ బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు పర్వతనేని వేణు సోదరి పర్వతనేని రవీంద్రబాబు – సుశీల దంపతుల కుమార్తె రమ్య చౌదరి వెడ్స్ శివరామ్ చౌదరి వివాహ వేడుక హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ %ు% ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దంపతులు, మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మరియు జిల్లా నాయకులు ముత్యాల వెంకటప్పారావు ,బెల్లం వేణు గోపాల్ .. వీరితోపాటు మాజీ జెడ్పిటిసి కూసంపూడి రామారావు, మాజీ ఎంపీపీ దొడ్డా హేమావతి – శంకర్రావు, కూసంపూడి మహేష్, శీలపురెడ్డి హరికృష్ణరెడ్డి, అంకం రాజు,పట్టణ మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఎలా స్పందించాలనే అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మహిళాప్రాంగణం, టేకులపల్లి, ఖమ్మంలో ఆపదమిత్ర వాలింటీర్లకు ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో శిక్షణా కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో వరదలు, ముంపులు మరియు పెనుప్రమాదాలు ఎవైనా సంభవించినప్పుడు ఆపదలో ఆదుకోవడానికి ఆపదమిత్రలుగా తీసుకోవటం జరిగినది. శిక్షణాకార్యక్రమంను శ్రీయుత జిల్లా కలెక్టర్, ఖమ్మం గారి ఆదేశానుసారంనిర్వహించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్, పోలీస్, ఫిషరీష్ మరియు విపత్కర సమయాలలో ఆదుకొనే సంబదిత లైన్ డిపార్ట్మెంట్లు వారి వారి శిక్షణా కార్యక్రమాలను వాలింటీర్లకు చెప్పటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఖమ్మం గారు, జాయింట్ డైరక్టర్, యానిమల్ హజ్బండరి ఖమ్మం గారు, జిల్లా ప్రణాళికాధికారి, ఖమ్మం గారు, మిషన్ భగీరథ అధికారి గారు మొదలగు జిల్లా అధికారులు హాజరు అవ్వడం జరిగినది.

# డా.కూరపాటి మెడలో మరో హారం..

- తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ లీగల్ కమిటీ సభ్యుడిగా ఎంపిక

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు, యువం పౌండేషన్ అధినేత డా.కూరపాటి ప్రదీప్ కుమార్‌కు మరో అరుదైన అవకాశం లభించింది. డా..ప్రదీప్ కుమార్ ఒక ధ్యేయంతో కదిలిన కాలం... లక్ష్యం విసిరిన బాణంలా, సాధనకు, దీక్షా దక్షతకు ఒక నిలువెత్తు రూపం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాలాన్ని, జ్ఞానాన్ని ఒడిసి పట్టిన వైద్య విజ్ఞాన రుషి.. బుడిబుడి అడుగుల బుజ్జాయిలు, బోసి నవ్వుల పాపాయిల చెలికాడు.. అనితర సాధ్యుడు... ఖమ్మం ప్రయివేటు వైద్య రంగంలో ప్రత్యేకమైన స్థానం పొందిన వాడు.. డా. కూరపాటి ప్రదీప్ కుమార్ గారు.. ప్రతిష్టాత్మకమైన తెలంగాణ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లీగల్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన శుభ వేళ వారికి పలువురు జిల్లా ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.




INDIAN MEDICAL ASSOCIATION
TELANGANA STATE

Dr. D. DWARAKANATHA REDDY, STATE PRESIDENT
Dr. V. ASHOK, HONY. STATE SECRETARY
Dr. T. DAYAL SINGH, HONY. STATE FINANCE SECRETARY

OFFICE ORDER

# బూర్గంపాడు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ



బూర్గంపాడు, కెరటం న్యూస్

భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్



స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.

అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు లతో కలిసి నూతన వధూవరులు కిర్తీ-నితీష్ లకు తమ ఆశీస్సులు అందజేశారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి-మంజు దంపతుల కూతురు కీర్తి పెళ్లి అల్తూరి మహేష్ రెడ్డి-రాధికల కుమారుడు నితీష్‌ల పెళ్లి హైదరాబాద్ మాదాపూర్ హైటెక్స్ ప్రాంగణంలో గురువారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, పార్టీ నాయకులు వాసుదేవ రెడ్డి, ఎర్రోళ్ల



శ్రీనివాస్, కిశోర్ గౌడ్,రాఘవలతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# బొడ్రాయి, ముత్యాలమ్మ ప్రతిష్టలో పాల్గొన్న లింగాల కమల్ రాజు





చింతకాని, కెరటం న్యూస్

చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో జరుగుతున్నటువంటి బొడ్రాయి, ముత్యాలమ్మ ప్రతిష్టలకు బిఆర్ఎస్ చింతకాని మండల నాయకులతో కలిసి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ కార్యక్రమంలో చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు,మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, వేమూరి ప్రసాద్, ప్రసాద్ తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు, తన్నీరు ఆశీస్సులు



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుతో కలిసి నూతన వధూవరులు కీర్తి-నితీష్ లను ఆశీర్వదించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి-మంజు దంపతుల కూతురు కీర్తి పెళ్లి అల్తూరు మహేష్ రెడ్డి-రాధికల కుమారుడు నితీష్ తో మాదాపూర్ హైటెక్స్ ప్రాంగణంలో గురువారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు -శ్రీనితరావు తదితర ప్రముఖులతో కలిసి అక్షింతలు వేసి,పుష్పగుచ్ఛమిచ్చి ఆశీస్సులు అందజేశారు. నూతన వధూవరుల తల్లితండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# బిసి బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్





భద్రాద్రి జిల్లా బ్యూరో, కెరటం న్యూస్

భద్రాచలం బీసీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలోని గదులు, మరుగుదొడ్లు మరియు బట్టలు ఎండబెట్టుకునే స్థలాన్ని, వంటగదిని, పరిశీలించారు. రోజువారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు. వసతి గృహంలో గదుల డోర్లు, కిటికీలు, మరుగుదొడ్ల డోర్లు, మెయిన్ గేటు సరిగా లేకపోవటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే వాటిని రిపేరు చేయించవలసిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం చేయడానికి వీలుగా వసతి గృహంలో డైనింగ్ హాల్ ఏర్పాటు చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేయాలని బీసీ సంక్షేమ అధికారి ఇందిరాను ఆదేశించారు. వస్తి గృహంలో పరిశుభ్రత పాటించాలని, ప్రతిరోజు మరుగుదొడ్లను శుభ్రం చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం మరియు స్నాక్స్ అందిస్తున్నారా అని తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఏరోజుకారోజు బియ్యాన్ని శుభ్రం చేసి వంట చేయాలని సూచించారు. వసతి గృహంలో సమస్యల పరిష్కారానికి తగిన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేస్తే పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట బీసీ సంక్షేమాధికారి ఇందిరా మరియు వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.